
# అమ్మవారు పారిపోయింది

"విష్ణురామ్"

హిమాలయాల మీది నుంచి రెండు దివ్య శక్తులు ధృవ నక్షత్రాల్లా వెలిగి పోతూ మూసి ఉన్న గుడి తలుపుల్లోంచి లోపలికి దూసుకు పోయాయి.

తలుపులకి ఉన్న కంచు గంటలు ఆనందంగా గాలికి వూగుతూ శ్రావ్యంగా శబ్దం చేశాయి.



పూజారి పరంధామయ్యా నెల జీతం రాకపోవడంతో ఇంటి వద్ద తులసి తీర్థం తాగి, దేవాలయం తలుపులు తీశాడు.

శివ పార్వతుల విగ్రహాలకి భక్తితో దండం పెట్టాడు.

"పాపం...." అంది స్త్రీ మూర్తి.

నవ్వాడు పురుష మూర్తి.

"ఈ పూజారి భోజనం చేయలేదు.... జీతం కూడా రాలేదు లా ఉంది..."

"అమ్మా - జగన్మాత. నా కూతురు వివాహం ఎలా చేస్తావో అంతా నీదే భారం! అంటూ ధ్యానంలో మునిగి పోయాడు.

స్త్రీ మూర్తి - తన కూతురు వివాహమే అన్నంత నంబర పడి పోయింది.

"పాపం! ఈ పూజారికి ఏమైనా చేయాలి. ఏదైనా ఉపాయం చెప్పండి."

"పురుష మూర్తి నవ్వాడు.

"అమ్మ వారివి.... అందరూ నీకు బిడ్డలే కదా ఏమైనా నీవే చేయాలి. అయినా ఓ - స్త్రీమాత నువ్వు ఇలా ప్రతీ వారి మీద జాలి, దయ, కరుణా కలిగి ఉంటే ఎలా?..."

"స్త్రీని కదా స్వామి..."

"అలా అయితే నేనేం అనలేను. సరే చాలా కాలానికి ఈ గుడి సందర్శిస్తున్నాం! భక్తులకు వరాలు ఇవ్వాలను కొంటున్నాం! కానీ ఇప్పటి పరిస్థితులు వేరు. ఇది కలియుగం కదా! నీ ముందు ఉన్న ప్రతీ వారి మీద జాలి చూపిస్తే నీకే ప్రమాద మేమో "

"నాకా స్వామి ఎలా?" స్త్రీ మూర్తి ఆశ్చర్య పోయింది.

పురుష మూర్తి నవ్వి "ఎలా అంటే దానికి సమాధానం కావాలి అంటే కొంత సేపు ఆగాలి"

"ఎందుకు స్వామి...."

"ఈ రోజు పర్వదినం కదా! నీ ముందు భక్తులు ఎక్కువగా వస్తారు వారి కోర్కెలు విను..."

* * * * * **

దేవాలయంలో దీపాలు వెలిగి పోతున్నాయి. జనం ఒక్కొక్కరే లోపలికి వచ్చి దైవ ద్యానంలో లీనం అయి పోతున్నారు.

"తల్లీ.... నా కూతురు వివాహం సవ్యంగా జరిగేటట్లు అనుగ్రహించు... నా మంగళ సూత్రం తప్పించి అన్నీ అమ్మేశాను...."

స్త్రీ మూర్తికి జాలి వేసింది.

ఎదురుగా మరో భక్తుడు

"స్వామి - అమ్మ మీరు అనుగ్రహానికి ప్రతిరూపాలు ఎలక్షన్‌లో నిలబడ్డాను. నా ప్రత్యర్థిని ఎత్తుకు పోయి దాచేయాలని ప్రయత్నం. ముహూర్తం అయితే మంచిదే పెట్టించాను ఇందులో విజయం సాధించాలి దీనికి నీ కరుణా కటాక్షం చాలా అవసరం తల్లి. నీకు చీర, రవిక సహస్ర నామం చేయిస్తాను."

స్త్రీ మూర్తి భయపడి పోయింది. పురుష మూర్తి వైపు జరిగింది.

"అటు చూడు..."

" అమ్మా పరీక్షలు... పరీక్షలు తల్లి. జులాయి వెదవలా తిరిగాను. నువ్వే రక్షించాలి. పేపరు రాగానే నా పక్క వాడు నాకు అన్ని విధాలా చూపించాలి. లేక పోతే నా గరల్ ఫ్రండు దగ్గర నా పరువు పోతుంది. నా పరువు పోయిందంటే దానికి కారణం నువ్వే తల్లి.

అంతే కాదు తల్లి. మా నాన్నకి నువ్వంటే బాగా గురి......నీ ఆశ్వీరచనం వల్లే గత వారం లంచం బాగా వచ్చిందని చెప్పాడు అలాగే నాకు నీ ఆశీర్వచనం కావాలి..."

స్త్రీ మూర్తి అదిరి పోయింది.

"నే నెప్పుడు ఆశీర్వదించాను..."

పురుమడు నవ్వాడు.

"నీది... జాలి గుండె కదా!"

దేవాలయంలో గంటలు మోగాయి. జనం లెంపలు వేసుకొని భక్తిగా పద్యాలు పాడి వెనక్కి వెళ్ళి పోతున్నారు.

"అదిగో అది విను..."

"తల్లి....నువ్వు కరుణ గలదానివి అందరి కోర్కెలు తీర్చే మహాతల్లివి. నా పెళ్ళానికి... అదే అమ్మా నా భార్యకి తెలియకుండా వేరే వ్యవహారం... నడుపుతున్నా... ఇంత వరకు దానికి తెలియదు. ఇపుడు తెలిసేలా ఉంది. తెలిస్తే దాన్ని కిరసనాయిలు పోసి చంపేయాలని నా మహా ప్రయత్నం. ఇందులో నీ ఆశీర్వచనం కావాలి. నీ కరుణా కటాక్షం నా మీద ప్రసారం చేయి. అందరికి ఇలవేల్పువి. నన్ను కాపాడు.. అమ్మా... తల్లి.... మాతా! జగన్మాత... నీవె నన్ను కాపాడాలి...!

స్త్రీ మూర్తికి ఆందోళన ఎక్కువైంది.

ఇదేమిటి వాడు మాట్లాడింది..."

పురుష మూర్తి నవ్వాడు.

"వాడు కూడా నీ పరమ భక్తుడే... నీది జాలి గుండె కదా!"

స్త్రీ మూర్తి తల తిప్పి ఎదురుగా చూసింది.

"తల్లీ... ఇంతవరకు నావల్ల నీకేం జరిగింది! గత ముప్పయి సంవత్సరాలుగా నీకు గుడి కట్టించాలని నా తాపత్రయం. అయినా ఏదో ఒక ఆటంకం! ఎలాగైనా నీ దేవాలయం ఈ నవరాత్రులలో శంకుస్థాపన జరగాలి. ఈ కార్యక్రమం సవ్యంగా జరిగేలా చేయించు. నన్ను

ఆశీర్వదించు తల్లి…"

స్త్రీ మూర్తి హృదయంలో పన్నీరు జల్లినట్లయింది.

"మా బాబే… మా బాబే…"

"నీది జాలి గుండె కదా !"

స్త్రీ మూర్తి - పురుష మూర్తి వైపు కోపంగా చూసింది.

"… స్త్రీ మాత… అటు చూడు… నీ భక్తుడు…"

ఎదురుగా ఓ భక్తుడు శరీరం అంత నేలకే తాకించాడు. "పూనకం" వచ్చినవాడల్లే వూగసాగాడు.

"తల్లి… తల్లీ… నా బాధ నీకేం చెప్పను. నా బాధలు నీవల్లే తీరాలి. నువ్వే నాకు అష్టదిక్కులు. నా భార్యని చంపేశాను. నా మరదలు మీద నాకు ఎంతో ప్రేమ. అంత ఇంత కాదు తల్లి ప్రేమ. ఎంతో ఉంది. ఓ మాట తల్లి. రహస్యంగా విను… నా మరదలవల్ల ఇంకా ఎక్కువ కట్నం వస్తుంది. డబ్బు… మా మావ బాగా ఉన్నవాడే తల్లి డబ్బు తల్లి… డబ్బు… అది లేకపోతే ఎలా చెప్పు. నీకు చీర రవిక కుంకుమ ఇలాంటి వన్ని చేయాలి అంటే డబ్బు కావాలిగా తల్లి…. ఈనా వ్యవహారంలో నువ్వు అన్నివిధాలా సహకరించు. జగన్మాత… జగజ్జనని శివదుంది…. శాఖాంబరి… మహిషాసుర మర్దని…"

స్త్రీ మూర్తి శరీరంలో వణుకు ప్రారంభం అయింది. పురుష మూర్తి వైపు చూసింది !

మెడలోని నాగరాజుని అటుఇటు జరిపి…"

నీది జాలిగుండె కదా !"

ప్రాంగణంలో అలజడి ప్రారంభం అయింది.

"అటుచూడు ఓ స్త్రీమాత…"

ఎదురుగా భారీ విగ్రహం మెరిసిపోతూంది. గంభీరంగా ధ్యానంలో ఉంది. మొహంలో బ్రహ్మాండమైన రాజఠీవి ఉంది.

"చూడు… తల్లి… నా వైపు చూడు… నా మనస్సులోని కోర్కెలు తీర్చు లేదా నీకు ఇవ్వాలనుకునేవి చాలా ఆలస్యంగా ఇస్తాను. నేను రేపు రాత్రి ఈ దేవాలయం హెడ్‌ని హత్య చేయాలనే ప్రయత్నంలో ఉన్నాను. వాడు నాకు గ్రామంలో ప్రతి విషయంలో అడ్డు తగులుతున్నాడు. రెండో విషయం. తల్లి. ఈ గుడిలో అదే తల్లి ఇదే ఈ దేవాలయంలో నీ మెడలో ఉన్న నగలు దొంగిలించపోతున్నాం. ఈ విషయంలో నువ్వు నాకు సహకరించాలి. లేకపోతే చాలా గొడవలు జరిగిపోతాయి. ఇక మూడో విషయం చూడు. మాత ఏదో నీ దయవల్ల వంద ఎకరాల భూమి సంపాదించాను. డబ్బు చాలా పాపిష్ఠి తల్లి ఎంత సంపాదించినా ఇంకా సంపాదించాలనే ఉంటుంది. అందుకే జగజ్జననీ ఈ దేవాలయం భూములు స్వాధీనం చేసుకోవాలని తీవ్ర-ప్రయత్నంలో ఉన్నా.. ఇందులో కూడా నువ్వు నన్ను ఆశీర్వదించాలి. ఇదిగో తల్లి ఇలా చేయకపోయావో తరువాత నీ ఇష్టం ఆలోచించుకో…"

అమ్మవారికి కంగారు వచ్చేసింది. మెడలో బంగారు నగలు చూసుకుంది.

"ఇత నెవరు స్వామి"

"నీది జాలిగుండె కదా?"

స్త్రీ మాత ఎదురుగా చూసింది. "తల్లి జీవితంలో తప్పు చేశాను. ఇక నా ఇరువైపుల వారికి వారికి చూపించలేను. ఈ రోజు రాత్రి కాలువలో దూకి చచ్చిపోతున్నాను. మాత నాలాంటి వారి సంఖ్య పెరగనీయ కుండా కాపాడు."



"ఆ బిచ్చగాడికి రోజూ, అంత జాగ్రత్తగా తిండి పెడతా వెందుకూ?" అన్నాడు భర్త.
"వండిన దానికల్లా వంకలు పెట్టకుండా బాగున్నదని మెచ్చుకుంటూ తినేవాడికి ఎంతైనా పెట్టాలని ఉంటుంది, ఏ ఆడదానికైనా" అంది భార్య నెమ్మదిగా.

అల్లం తిరుపతి, గాజులవల్లి

స్త్రీ మాత పురుషుడి వైపు చూసింది.

"ఈ…"

"నీది జాలిగుండె కదా !"

ఈ లోపు దేవాలయంలో ప్రసాదం మహాజోరుగా పంచుతున్నారు. పిల్లలు ఆనందంతో కేకలు వేస్తున్నారు.

"పిల్లలంటే నాకు మహా ఇష్టం-" అంది మహదానందంగా ఆ స్త్రీమాత.

"అటు చూడు.. భక్తుని మొర…"

గళ్ళ లుంగి- చారల బనీను వేసుకున్నాడు అతి భక్తిగా కళ్ళు మూసుకున్నాడు.

"తల్లి.. నువ్వు విశ్వాంతరాళంలోఉండే దానివి. నా మొరవిను. అదిగో ఆ మూల పాపలు అదే పదేళ్ళ పాపలుని ఎత్తుకుపోయి 'సిటీ'లో అమ్మేయాలని వచ్చాను. ఇందులో నీ సహకారం కావాలి తల్లి. నా ఈ వ్యాపారంలో నీ కరుణా కటాక్షం ఇవ్వు తల్లి. నీకు దండిగా ఇచ్చుకుంటాను"

స్త్రీ మూర్తి గజగజ వణికి పోయింది. పురుషమూర్తి వైపు చూసింది.

"నీది జాలిగుండె కదా!"

ఎదురుగా ఇద్దరు నిలబడ్డారు.

"మాత. అమ్మా.. చిన్నతనం నుంచి నేను మనస్ఫూర్తిగా నిన్ను కొలిచాను. నా మొర ఆలకించినాకు చక్కని భర్తని యిచ్చావు. అంతే చాలు. మా వల్ల ఎవ్వరికి ఏ విధం అయిన హాని జరగకుండా చూడు. మా అత్తమామలు నన్ను దేవుడిలా చూసుకుంటున్నారు. నా భర్త నా పిల్లలే నా స్వర్గం. నా ఇంటిలో నీవు దైవంగా ఉండి. నిత్యం నా చే పూజలు జరిగేలా చేయి. ఇదే నా కోరిక…"

స్త్రీ మూర్తి పరమానందం చెందింది. ఆమె ప్రార్థన విని, మొహంలో ఆనందం వెలిసింది. పురుషుడి వైపు చూసింది.

"నీది జాలి గుండె కదా!"

ఈలోపు దేవాలయంలో మళ్ళీ అలజడి ప్రారంభం అయింది.

లాల్చి, పైజామా, కళ్ళజోడు చక్కని క్రాపు- నిటారుగా నిలబడ్డాడు.

తల్లి.. మాత జగజ్జనని బ్రహ్మవిష్ణు శివుడు రూపానివి. లక్ష్మి సరస్వతి పార్వతి రూపాలవి. త్రిగుణ స్వరూపానివి. చతుర్వేదాలివి. అష్టాదశ పురాణాలవి అష్టదిక్కుల దేవివి. సకలశాస్త్ర "సారా" నివి. క్షమించు తల్లి అప్పుడప్పుడు నేను సారా అదే హైక్లాస్ సారా పుచ్చుకుంటాను తల్లి. నీవు లేనిదే ఈ ప్రపంచం కాదు కాదు తల్లి ఈ విశ్వమే లేదు".

స్త్రీ మూర్తి మొహంలో ఆనందం తాండవం చేస్తోంది.

"తల్లి.. నేనో రచయితని, కవిని. నవల రచయితని యివన్నీ నీ వల్లే తల్లి జరిగింది. నువ్వు ఎందరికో వరాలు ఇచ్చావు. నీ రికమెండేషన్ చాలా బలం అయింది తల్లి. శుంభ, నిశుంభులు, మధుకైటభులు, రావణ కుంభకర్ణులు, ఇలా ఎందరికో వరాలు ఇప్పించావు. ఇచ్చావు. జగజ్జననీ నీవు ఎంత పొగిడితే అంత బలంగా ఉంటావు తల్లి. నిన్ను పొగిడి తీరవలసిందే".

స్త్రీమూర్తి మరీ ఆనందం చెందింది.

"పురుషమూర్తి వైపు గర్వంగా చూసింది. నీది జాలి గుండె కదా!"

"జగన్మాత ! నక్షత్రాలన్ని నీవే. గ్రహాలన్ని నీవే జ్యోతిశ్చక్రమే నీవు గదా తల్లి. నిన్ను పూజించనిదే ఏ రచయిత పైకి వస్తాడు. ఏ జ్యోతిష్యవేత్త పైకి గుర్తించబడతాడు. అలాంటి వాడినే తల్లి నేనూను. నాదో చిన్న వినతి తల్లి…"

స్త్రీమూర్తి జాగ్రత్తగా వినాలని ముందుకు జరిగింది. పురుషుడిని చూస్తూ.

"నీది జాలిగుండె గదా!"

"ఏం లేదు.. తల్లి.. ఈమధ్య నవలల పోటీ జరిగింది. నాతోపాటే మరో నవలా రచయిత నవల కూడా ప్రయిజు లిస్ట్‌లో ఉందిట. నా నవలకి మాత్రమే అవార్డు రావాలి. వాడి నవల ఏదో ఒక విధంగా కొల్పోయేలాలని తీవ్ర ప్రయత్నంలో ఉన్నా. ఇందులో నీ సహాయ సంపత్తులు చాలా దండిగా కావాలి. చూడు తల్లి. నా కోరిక కనుక నెరవేరలేకపోతే చూడు నీ మీద భయంకరం అయిన చెత్తనవల రాసి స్వంతంగా ప్రెస్ పెట్టి మరీ ముద్రించి మార్కెట్టులో విడుదల చేస్తాను. తర్వాత నీ ఇష్టం. నా ఈ చిన్న కోరిక నెరవేరుస్తావు కదూ!"

స్త్రీ మూర్తికి ఊపిరి ఆడలేదు. ఈ భక్తుడు పొగిడాడా! తిట్టాడా! భయ పెట్టాడా!

"పురుషమూర్తి వైపు చూసింది.

"పాపం నీది జాలిగుండె కదా! స్త్రీ మూర్తి మరల ఎదురుగా చూసింది.

"అమ్మా తల్లి నా. అత్తగారు మహా ప్రచండురాలు. నన్ను క్షణం క్షణం ఏడిపించుతూనే ఉంది. అబ్బబ్బ ఆ నసుగుడు నేను పడలేను అమ్మా! పుట్టింటిలోనే నీవు చాలా కష్టాలు పడ్డావు. అదే తల్లి "దక్షయజ్ఞం" గుర్తు లేదా మాత. ఎంత కష్టం ఎంత కష్టం నీకు చెప్పునిలాగా మేం ఎలా భరించగలం. నా అత్తగారింటిలో నరకం

అంటె నమ్ము. వేరే కాపురం అయినా పెట్టించు లేదా. నా అత్తగార్ని...''

శ్రీమాత కంగారుపడిపోయింది.

ఎదురుగా మరో వ్యక్తి భక్తితో

''చూడు తల్లి నువ్వు చేయని వింతలు విశేషాలు లేవు. మా కోడలు పిల్ల నాకు కట్నం లేకుండా వచ్చింది. అందుకు దానికి గర్వం. దాని పొగరు అణచాలని. ఇదిగో తల్లి... రహస్యంగా కడుపులో దాచుకో... నీకు కాబట్టి చెప్తున్నా. దానికి అదే- నా కోడలు పిల్లకు మందు పెట్టాను. ఆ మందు దాని ప్రాణం తీయాలి తల్లి... లేకపోతే నా మీదే అది పెత్తనం చలాయిస్తుందా? అమ్మా నువ్వు జగన్మాతవి నా కోరిక తీర్చు తల్లి...!!

శ్రీ మూర్తి నిలువెల్లా వణికిపోయింది. పురుషమూర్తి వైపు చూసింది.

''ఈ...ఈ...''

''నీది జాలి గుండె కదా''

దేవాలయంలో భజనలు తీవ్రస్థాయికి చేరాయి. వద్యాలు, పాటలు, స్తోత్రాలు మారుమ్రోగిపోతున్నాయి.

అఖండ దీపారాధనలు సాగిపోతున్నాయి. విపరీతం అయిన జనం.

మద్దెలలు, మృదంగాలు లయబద్ధంగా సాగుతున్నాయి.

దేవాలయంలో దీపారాధన పొగ గుబాళిస్తోంది. బ్రహ్మాండమైన మేఘంలా ఎగురుతోంది.

భక్తులు అందరూ అదే పారవశ్యంతో వూగి పోతున్నారు.

శ్రీమూర్తి పురుష మూర్తి ముందర పావం వూజారి హారతి ఇస్తూ అమ్మవార్ని భక్తిగా కొలుస్తున్నాడు.

''అటు చూడు ... శ్రీమాత...''

''తల్లీ... అమ్మా... జగజ్జనని...

మీ దయ వలన చదువురాని మాకు విద్య వచ్చింది. నీ రూపం నీధ్యానం మాకు అర్థం అయింది. నీరూప స్వభావం నాలుగుతత్వాల భావం అయింది. అక్షర జ్ఞానం లేని మాకు అక్షరం విలువ తెలియజేశావు. మీ దయవల్లే ఇలా నీ ముందర ధ్యానం చేయగలుగుతున్నాం.

అంత నీ దయ మా సంసారం నీవే సవ్యంగా సాగేలా చేయాలి. నా ఇంట నీవు శాశ్వతంగా వెలిసి, నా ఇంటికి నా హృదయాన్ని నీవే ఓ దేవాలయంగా మార్చాలి... ఇదే... నా కోరిక...''

స్త్రీ మూర్తి హృదయం పరమానందం చెందింది. పురుష మూర్తి వైపు చూసింది.

''దంపతులు స్వామి''

''నీది జాలి గుండె కదా!''

అంత మేఘంలాంటి పొగలో ఎదురుగా ఓ భక్తుడు

''అమ్మా... తల్లీ... జగజ్జనని నీవు లేనిదే ఈ విశ్వంలేదు. మగవాడిని తిట్టాలి. స్త్రీ మూర్తిని ఎదురుగా పొగడాలి. కదా! తల్లీ... ఇదే కదా తల్లి జీవితంలో పైకి రావాలంటే బ్రహ్మాండమైన సూత్రం... విశ్వజనీన మాత నిన్ను అధికంగా పొగుడుతున్నానని వేరే అనుకోకు తల్లి''

స్త్రీ మూర్తి శరీరంలో ఆనందం పెరగసాగింది. ఆనందంగా పురుమడివైపు చూసింది.

''నీది....''

''జాలి గుండె లెండి. ఆ విషయం తెలును ఆ భక్తుని ప్రార్థనలు వినండి''



''రామిరెడ్డి దగ్గరున్న కోళ్ళలో నీవెన్ని కోళ్ళను దొంగిలించావ్'' న్యాయవాది దొంగను అడిగాడు.
''నలభై మాత్రమే''
''ఇప్పుడు నీ వద్ద ఎన్ని కోళ్ళున్నాయి''
''మూడొందల నలభై ఆరు.''

**వాగారవు నాగేశ్వర రావు**, రాజవీధి.

''నేను మీ ముద్దుల బిడ్డని తల్లి! జీవితంలోకి పైకి రావాలి అంటే ఏదో ఒకటి చేయాలి కదా తల్లి. పొట్ట కోసం కోటి విద్యలు అని అన్నారు గదా తల్లి. నాదే చిన్న కోరిక తల్లి. నా వ్యాపారం మూడు వువ్వులు ఆరు కాయలుగా సాగాలి. ఈ వ్యాపారంలో ఎవరిని నమ్మాలో ఎవరిని నమ్మకూడదో అర్థం కావడం లేదు.

నేనంటె అందరికీ మహా కోపం తల్లి... ప్రజలకు కోపమే. ప్రభుత్వానికి కోపమే. నాది చాలా కష్టకాలం తల్లి. నీవే నన్ను నిత్యం కాపాడాలి..''

శ్రీమూర్తి పురుష మూర్తి వైపు చూసింది.

'నీది జాలి గుండె కదా...'

''అమ్మా... నా మనసులో ఉన్న కోరిక చెవుతున్నాను. కాని నీవే నాకు సహకారం చేయాలి. అవును. మాత నీకు 'తెలివతి' వచ్చు కదా. ఈ పాటికి నీకు అందే ఉంటుంది. నా మనస్సులోని మాట. సరేలే తల్లి. నీకు ఎన్నో వ్యవహారాలు కాదా. నేనే నా మనస్సులోని మాట విన్నవించుకుంటాను. ఇదిగో అమ్మా... తల్లి జగజ్జనని నా వ్యాపారం... నీతోనే!!

శ్రీమాత కంగారు పడిపోయింది.

పురుష మూర్తి వైపు చూసింది. అమాయకమైన కోలమొహంతో

''నీ... నీ... నీ...'

''సరే... అటు వినండి.. ఏదో రహస్యంగా అంటున్నాడు''

''ఏం లేదు తల్లి. నా వ్యాపారం నీతోనే అంటే. వేరే అంటె ఏం లేదు. గుళ్ళో విగ్రహాలు విదేశాలకి అమ్మి వేయడం అదే తల్లి నా వ్యాపారం. ఎంత చక్కని వ్యాపారమో చూడు తల్లి...''

స్త్రీ మూర్తిలో కంగారు భయం రేగింది. పురుమడి వైపు నిదానంగా జరిగింది.

''నీది జాలి జాలి జాలి''

''అది సరేనండి. వాడేదో ఇంకా అంటున్నాడు...''

''ఏం లేదు. తల్లి. నా మనస్సులోని కోర్కె. మరో విషయం తల్లి. ఏమిటంటావా జగజ్జననీ. వ్యాపారం తల్లి వ్యాపారం. ప్రపంచంలో జీవితమే వ్యాపారం తల్లి. రాయిలో ఏం ఉంది అని కొందరు అంటారు గదా తల్లి. కానీ ఓ రహస్యం తల్లి. రాయినే ఆధారంగా జ్యోతిష్యం చెప్పడం లేదు. వాళ్ళు రాయిద్వారా జ్యోతిష్యం చెప్పి డబ్బు ఏం దోచేస్తున్నారు తల్లి. చూశావా! ఎంత తెలివి గలవాళ్ళు జ్యోతిష్యులు అమ్మా! మరో ముఖ్య విషయం. అలా బేల మొహం ఎందుకు తల్లి! జ్యోతిష్యం ఉందో లేదో నాకు తెలీదు. అదో గోల తల్లి. ఎవడో ఓ జ్యోతిష్యవేత్త చెప్పాడు. రాయివల్ల నీకు జీవితంలో కలిసి వస్తుందిరా! అని, నవరత్నాల వ్యాపారం చేయి అని! కానీ - మాత, అలా కోపంగా చూడకుతల్లి. ఏదైనా రాయే కదా తల్లి. అందుకే ఇలా గుడిలో విగ్రహాల రూపంలో ఉన్న రాయినే అమ్మి వ్యాపారం చేస్తున్నాను. ఇందులో ఏం తప్పు ఉంది తల్లి. డబ్బు తల్లి డబ్బు. రాయిలో ఎంత అద్భుతం ఉందో నాకు అర్థం అయింది. అందుకే మాత గుడిలో విగ్రహాలని ఎత్తుకు పోయి వ్యాపారం చేస్తున్నా. ఏ వ్యాపారం అయితేనేం ఏ రాయి అయితేనేం తల్లి. రాయివల్ల డబ్బు సంపాదన ఉంది. అందుకే రేపు రాత్రికి ఇదే దేవాలయంలో నీ విగ్రహం ఎత్తుకుపోతున్నాను. అలా కోపంగా చూడకు తల్లి. నేనో క్రాక్ని. పర్వర్టడ్ని. అన్ని భావల్లోని వెధవ వదాలూ నాకు వర్తిస్తాయి అమ్మ.

స్త్రీ మూర్తిలో వణుకు భయం కంగారు పైకి లేచాయి.

''స్వామి... సాధా... వరంధామా...''

''నీది జాలిగుండె కదా !''

''అమ్మా జగన్మాత... మరో చిన్న విషయం. నీతోపాటు అదిగో ఆ దొరగారు. అదే తల్లి. శివుడు నీ భర్త విగ్రహం కూడా కలిపే ఎత్తుకుపోతున్నాను. మీ ఇద్దర్నీ ఎవరూ విడదీయలేరు గదా తల్లి. అందుకు రేపు రాత్రికి నేను చేయబోయే ఈ గుడిలోని విగ్రహాల దొంగతనంలో నీ కరుణా కటాక్షాలు సహస్ర కిరణాలుగా వెదజల్లు తల్లిచాలు. నీకు రవిక, చీర అదే తల్లి బ్రహ్మాండమైన బెనారస్, కంచి, అరణి, చందనా సరిత చీరలు పెడ్తాను. ఇంకో విషయం తల్లి నికు వసువు కుంకుమ అంటే మరీ ఇష్టం గదా! సహస్రనామ పూజ బ్రహ్మాండంగా చేయిస్తాను. అందుకే అమ్మ. నీతో నేను చేసే వ్యాపారంలో విజయం చేకూర్చు తల్లి. అంతకంటే ఇంక నాకేం అక్కరలేదు. మాత జగన్మాత జగజ్జననీ మహిషాసుర మర్దిని. మహాకాళీ, మహాలక్ష్మి, మహాలక్ష్మి, మహాలక్ష్మి మహా సరస్వతి. అంతా మీదే దయ. స్త్రీ మాతల్లి నీవే కాపాడాలి... నీ దేవాలయాల నిర్మాణానికి సహకరించాలి.

స్త్రీ మూర్తి నిలువెల్లా వణికిపోసాగింది. ''స్వామి... స్వామి... నాకు అయోమయంగా ఉంది.

''నీది జాలిగుండె కదా దేవి...''

అమ్మవారు కర్పూరం పొగలోంచి విశ్వరూపంతో లేచింది.

పురుషమూర్తి - స్త్రీ మూర్తి వెంట బయల్దేరారు. ఇద్దరూ క్షణాల్లో మాయమయ్యారు. ఉలిక్కిపడి లేచాడు పూజారి వరంధామయ్య! ఆకలితో ధ్యానముద్రలో కూర్చున్న అతనికి ఏం జరిగిందో కొన్ని క్షణాల వరకూ అర్థం కాలేదు. నిత్యం భక్తుల కోరికలు గమనిస్తున్న అతనికి అది కలో - నిజమో అర్థం కాలేదు. అమ్మవారు నిజంగా పారిపోయిందా! అన్నదే అతని అదుర్దా!